


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

బుధవారం 14, మే 2025 పేజీలు - 8


# టీయుడబ్ల్యూజేతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

## జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి




చిట్యాల, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో టీయూడబ్ల్యూజే ఎల్లవేళలా ముందుంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని పెన్షనర్స్ భవన్‌లో మంగళవారం జరిగిన మండల యూనియన్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. జర్నలిస్టులకు రూ.15 లక్షల వరకు వైద్య సేవలకు కావలసిన హెల్త్ కార్డుల పంపిణీ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో యూనియన్ జరుపుతున్న చర్చలు కొలిక్కి వస్తున్నాయని, అతి త్వరలోనే అమలులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో

మిగతా 2లో

# విత్తన కేంద్రం ప్రారంభించిన కలెక్టర్





**నల్గొండ జిల్లా బ్యూరో**

రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. తక్కువ ధరకు ఆశపడి అనధికారిక డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. వ్యవసాయ సాగులో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విత్తన కేంద్రాలను ఏర్పాటు చేసి రాయితీ పై రైతులకు విత్తనాలను అందజేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద తెలంగాణ విత్తన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తన కేంద్రాన్ని ప్రారంభించి 50 శాతం సబ్సిడీ పై పచ్చిరొట్టె ఎరువుల విత్తనాల పంపిణీని ప్రారంభించారు. మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కల్తీ విత్తనాలు కొని మోసపోకుండా తెలంగాణ విత్తన సంస్థ ద్వారా పంపిణీ చేసే విత్తనాలు కొనాలని చెప్పారు. వివిధ రకాల విత్తనాలు బ్లాక్ మార్కెట్లో అమ్మకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతుల బయోమెట్రిక్ హాజరు తీసుకుని విత్తనాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, రానున్న వ్యవసాయ సీజన్లో సన్న బియ్యం విత్తనాలు ఎక్కువగా అవసరం అవుతాయని, ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని సన్న బియ్యం విత్తనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ధరకు ఆశపడి నిబంధనలు లేని, నాణ్యత

మిగతా 2లో

# శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి

## - ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్ రాజు




భువనగిరి, మేజర్‌న్యూస్ : కార్మికుల శ్రమను దోచుకోవడానికే కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను తీసుకోవచ్చిందని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్ రాజ్ ఆరోపించారు. ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం విశ్రాంతి ఉద్యోగుల భవనంలో పిల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అసంఘటితరంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ అధీనంలోనే ఉండాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించాలి ఉద్యోగ భద్రత కల్పించాలీనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఫ్రీ బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోని నెలకు 10000 రూపాయలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం 10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక-ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలనీ మే-20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, ఇంజ హేమలత, సోమన సబిత, కోశాధికారి బీరకాయల మల్లేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, చిలువేరు అంజయ్య, సామల భాస్కర్, ముంతాజ్ బేగం, బాగుల వసంత, పబ్బాల రాజు, ముదిగొండ బసవయ్య, చొప్పరి సత్తయ్య, దుబ్బాక సంజీవ, ఎర్ర సీమాన్, చేరాల లింగయ్య, పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య, అనసూర్య, లక్ష్మి, సంధ్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ పార్టీ అబ్జర్వర్‌లను ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, పార్టీ అబ్జర్వర్ నాసిర్ అహ్మద్‌లను మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్,మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య, నకిరీకంటి యాదయ్య, పాలకూరి యాదయ్య, జంగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వీరజవాన్ మురళీనాయక్‌కు నివాళులర్పించిన జర్నలిస్టులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః భారత సరిహద్దులో శత్రువులతో పోరాడి వీరమరణం పొందిన తెలుగువాసి మురళీనాయక్‌కు స్థానిక జర్నలిస్టులు అమర వీరుల స్థూపం వద్ద మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీనాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికి స్ఫూర్తిదాయకమన్నారు. పాకిస్థాన్‌తో యుద్ధంలో మురళీనాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలను జర్నలిస్టులు వందనాలు తెలియజేశారు. మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. మురళీనాయక్ కుటుంబ ప్రగాడ సానుభూతి తెలియపరచి మురళీనాయక్‌కు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యువ వికాసానికి సిబిల్ స్కోర్ లింకు పెట్టొద్దు

## తాటికొండ సీతయ్య



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం లబ్దిదారులకు సిబిల్ స్కోర్ ఉంటేనే లోన్ ఇస్తామని చెప్పడం మరోసారి యువతను మోసం చేయడమే అని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ అట్టహాసంగా ప్రకటనలు గుప్పించి లక్షలాది నిరుద్యోగులకు ఆశ కల్పించి దరఖాస్తులు సేకరించిన అనంతరం ఈ విధంగా ప్రకటన చేయడమనేది అన్ని వర్గాల యువత ఆశలపై నీళ్లు చల్లిన చందంగా ఉందని అన్నారు. సిబిల్ స్కోర్ ఉండాలి అనే పద్దతిని వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గునిగంటి సతీష్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయి

## ఎమ్మెల్యే మురళినాయక్

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోవాలి

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః దేశంలో కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి ఉన్నదని దేశానికి వన్నె తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. రానున్న రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీ ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ కోరారు. ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గానికి మమ్ములను పరిశీలకులుగా నియమించారని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రోజుకు రెండు, మూడు మండలాల్లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తామని ఆ సమావేశంలో మండల అధ్యక్షుడుగా, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, గ్రామ శాఖ అధ్యక్షులు



ఉండాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నియోజరవర్గంలోని కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు అసంతృప్తిలో ఉన్నారని వారందరికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై సమీక్ష



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు ఆలస్యం జరగకుండా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు త్వరగా చేయాలని ట్రాన్స్‌ఫోర్ట్‌లో ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అదనంగా ఏడు లారీలను ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న వైఎస్ఆర్ మిల్లుకు ధాన్యాన్ని తరలించే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, వ్యవసాయ అధికారి, పిఏసిఎస్, ఎఫ్‌బిఓ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో గందరగోళం

## ఎమ్మెల్యే సామెల్ గుర్తించడం లేదంటూ ఆందోళన



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అధ్యక్షతన జరిగిన తుంగతుర్తి ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ పరిశీలకులుగా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్, శత్రురావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ ఆందోళన చేశారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించకుండా బిఆర్ఎస్ నుండి వచ్చిన వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నాడని అన్నారు. మా సమస్యలను పరిష్కరించాలంటూ వారిని అడ్డుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్లుగా, డైరెక్టర్లుగా వారికే పదవులు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలకులు ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఏఐసిసి ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారికే పదవుల ప్రాధాన్యత ఇచ్చేలా మాకు సూచించారని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మొదటి నుండి కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ పదవులు ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేశారు.

# విత్తన కేంద్రం ప్రారంభించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాణాలు లేని విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని కోరారు. తెలంగాణ విత్తన సంస్థ జారీ చేసిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, ప్రత్యేకించి పత్తికి సంబంధించి అనుమతులు లేని లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పత్తి విత్తనాల పాకెట్లు 901/- రూపాయలకు అమ్మడం జరుగుతున్నదని, ఎవరైనా ఎక్కువ ధరకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే 8977751452 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, పాకెట్ పై తయారు చేసిన తేదీ, ఎక్స్ ఫైరీ తేదీ అన్నింటిని జాగ్రత్తగా గమనించాలని, రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలని చెప్పారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లు తమ దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం 50 శాతం సబ్సిడీ పై పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలను మంగళవారం నుండి అమ్మడం ప్రారంభించడం జరిగిందని, మండల కేంద్రాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు సంబంధిత వ్యవసాయ అధికారి ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని ఆమె చెప్పారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# టీయుడబ్ల్యూజేతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

కూడా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని అన్నారు. జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశాలు కల్పించాలని ఇటీవలే రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌తో సంప్రదింపులు జరిగినట్లు, ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను యూనియన్ ఆధ్వర్యంలో పరిష్కరించబడ్డాయని అన్నారు. మండల స్థాయి నుండి జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారంలో సంఘానికి చేయూతని అందించాలని ఆయన సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులు తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని వృత్తి పట్ల అంకిత భావాన్ని కలిగి ఉండాలని కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి. కల్మెల నాగయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల పంపిణీ అంశం త్వరలోనే పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సంఘం పటిష్టత కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదరి యాదగిరి, సీనియర్ నాయకులు దోసపాటి సత్యనారాయణ, వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దొటి శీను, జిల్లా ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న, పెద్ది నరేందర్, మెండే వెంకన్న, ఏళ్ల వెంకన్న, చెరుపల్లి శ్రీనివాస్, పోకల కరుణాకర్, కూనూరు మధు తదితరులు పాల్గొన్నారు.

# దాసి చిత్రకళ నిలయం లోశేషు సార్ వర్ధంతి

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : మే 12న, శేషు సార్ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకునే సదస్సు నాగార్జునసాగర్‌లోని 'దాసి సుదర్శన్ స్మారక చిత్రకళా నిలయం'లో నిర్వహించడం జరిగింది. సదస్సుకు హాజరైన శేషు మిత్రులు, స్టూడెంట్స్, సహోపాధ్యాయులు ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని భావోద్వేగాల మధ్య పంచుకున్నారు. జీవితకాల మిత్రులైన శేషు సార్, సుదర్శన్ సార్ ల స్నేహాన్ని కొనియాడారు. ఈ సదస్సులోనే నాగార్జునసాగర్ లోని దర్శనీయ స్థలాల జాబితాలో 'దాసి సుదర్శన్ మెమోరియల్ ఆర్ట్ గ్యాలరీ' కూడా చేరే దిశగా కృషి చేయడమే లక్ష్యంగా 'దాసి సుదర్శన్ మెమోరియల్ ఆర్ట్ గ్యాలరీ' ట్రస్ట్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గ్యాలరీ సంరక్షణ, అభివృద్ధి, నిర్వహణ కోసం ఈ ట్రస్ట్ సభ్యులు పనిచేయడమే కాకుండా, సుదర్శన్ అద్భుతమైన చిత్రకళను, నిపుణతను దశ దిశల వ్యాపింప చేయడానికి, స్థానిక మిత్రుల సహాయ సహకారాలతో ప్రతి నెల ఒక కార్యక్రమం చేయాలని సంకల్పం తీసుకున్నారు. సుదర్శన్ చిరకాల మిత్రులు యు వి రామ్మోహనరాజు, అందరి ఆమోదంతో ట్రస్ట్ చైర్మన్ గా ఎన్నుకోబడినారు. ట్రస్టు శాశ్వత గౌరవ అధ్యక్షురాలుగా సుదర్శన్ సతీమణి శ్రీమతి స్వాతంత్ర ఉంటారు. కార్యనిర్వాహ కార్యదర్శిగా కస్తూరి ప్రభాకర్, ఆర్థిక కార్యదర్శిగా మున్నాభాయ్ లను నియమించారు. ఇక ట్రస్ట్ సభ్యులుగా: సమతా ప్రసాద్, పాండురంగారావు (మట్టి మనిషి), స్వతంత్ర బాబు, బాలేశ్వర్, కిరణ్మయి, చక్రవర్తి, హరికృష్ణ, చెన్నూరి రంగారావు ఎన్నుకోబడినారు. వీరందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, అభినందనలు.



# భూగర్భ డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భూగర్భ డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచామన్నారు. చేసిన అభివృద్ధిని చూసే నన్ను మూడవ సారి భారీ మెజారిటీ గెలిపించిన మీకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని, రానున్న రోజుల్లో కూడా భూదేవి హిల్స్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, విఠల్, శశిధర్, జైహింద్, తిరుమల్ రెడ్డి, మల్లా చారి, తిరుపతి, దినేష్, సత్యనారాయణ, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, బ్రహ్మానంద చారి, మహంకాళి, వెంకటేష్, అజం, ప్రభాకర్, ఆంజనేయులు, నాగరాజు, ముంతాజ్, నవీన్, రాజు, సురేష్, మధు, సోమయ్య, తారా సింగ్, మహిళా నాయకురాలు త్రివేణి, మంజుల, పార్వతీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, భూదేవి హిల్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారులతో డిజిటల్ మ్యాపింగ్ మెడికల్ సర్వీసెస్ గురించి నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డిజటల్ మ్యాపింగ్ ఫర్ ఇమ్‌ప్రూవ్డ్ మెడికల్ సర్వీసెస్ కవరేజీ–సెషన్ ఎన్.ఐ.యు.ఎం. కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ షార్ట్ టర్మ్,మీడియం టర్మ్,లాంగ్ టర్మ్ యాక్షన్ ప్లాన్ ను 100 శాతం మెడికల్ సర్వీసెస్‌ను నిర్వహించేందుకు వైద్యాధికారులు పూర్తి చొరవ తీసుకోవాలన్నారు.

# సత్కారం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కలైమామణి డా. తాడేపల్లి లోకానాధ శర్మ – కు అన్నమయ్య సంకీర్తనా గాన నిపుణ బిరుదును త్యాగరాయ గానసభలో ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.నవ్య నాటక సమితి అన్నమాచార్య మిషన్ ఈ వేడుకను నిర్వహించారు.

# గౌతంనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే, కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ చిన్మయి మార్గ్, వెంకటాద్రి నగర్ లలో మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి పర్యటించారు.ఈ సంద ర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వరద ముంపుకు గురవుతున్న చిన్మయ మార్గంలో వరద నీరు సజావుగా పోవడానికి వాటర్ వెంట్, అలాగే చిన్మయి మార్గంలో ఉన్న 277 గజాల పార్కు స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. వెంకటాద్రి నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్ ను స్థానికులు రోడ్డు, భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించా లని కోరారు. అనంతరం హనుమాన్ పేట్ లోని రైల్వే లైన్ కింది నుండి కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (వెంట్)ను ఎమ్మెల్యే పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుండి మరో డ్రైనేజీ లైన్లు ఏర్పాటు



చేయాలని అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసిపి శ్రీనివాస్, డిఈ లౌక్య, ఏఈ దివ్యజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు, జేపీసీ వెంకన్న, మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ నాంపల్లిలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం ముఖ్య అతిథిగా న్యాయవాది నర్రి స్వామి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సురక్ష సమితి ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు ఎంప్లాయిస్లకు ఉచితంగా అంబలి పంపిణీ చేయబడింది. సామాజిక బాధ్యతగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన న్యాయవాదుల సురక్ష సమితిని నర్రి స్వామి ప్రశంసించారు. ప్రాక్టీస్తో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్న నర్రి స్వామిని తెలంగాణ న్యాయవాద సురక్ష సమితి అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి హమ్మద్, కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నర్రి స్వామి మాట్లాడుతూ, న్యాయవాద సంఘాల ఎన్నికల సమయంలో సేవా దృక్పథంతో ఉన్న, సామాజిక స్పృహ కలిగిన వారిని ఎన్నుకోవడం ఎంతో అవసరం, అని తెలియజేశారు. అంబలి పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు న్యాయవాద వృత్తికి మరింత గౌరవాన్ని తీసుకొస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తిరుపతి వర్మ, వంశీకృష్ణ, మహేష్ బాబు సహా అనేకమంది జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# క్వాకరీ వ్యతిరేకంగా తెలంగాణ డెర్మటోలజిస్టుల ఉద్యమం

## డా. రాజేతకు మద్దతుగా నిలిచిన వైద్య వర్గాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్:అర్హతలులేని వ్యక్తులు చర్మ, జుట్టు, సౌందర్య చికిత్సల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఘటనలపై చైతన్యాన్ని కలిగించేందుకు తెలంగాణ డెర్మటాలజిస్టులు క్వాకరీ వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇటీవల ఓ ప్రైవేటు మీడియా ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న డా. రాజేత దమిశెట్టి, క్వాకరీపై మాట్లాడే స్వేచ్ఛ నాకు ఉంది. నా వ్యాఖ్యలు వక్రీకరించబడ్డాయి, అని స్పష్టం చేశారు.

తనపై సైబర్ బుల్లీయింగ్ జరగడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం తో , ఫిర్యాదు ఆధారంగా రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దంతవైద్యులచే పంపిన నోటీసులకు ఆమె సమాధానం ఇచ్చారు. పరువు నష్టం



కలిగించే వీడియోలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

డా. రాజేత మాట్లాడుతూ, మా పోరాటం ఏ వృత్తి వ్యతిరేకంగా కాదని, ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు మాత్రమే అని పేర్కొన్నారు.

# నార్సింగి మున్సిపల్ కమిషనర్ తీరుపై ధ్వజమెత్తిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 13): నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ ప్రవర్తన తీవ్ర అభ్యంతరకరంగా ఉందని నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. అంతా తన ఇష్టానుసారంగా కమిషనర్ తీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అంశాలను లేవనెత్తారు. కమిషనర్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కలెక్టర్ ఆఫీసు చుట్టూ తాను తిరిగి బ్యాలెట్ బాక్సులను ఖాళీ చేయించానని అన్నారు. ఈ విషయంపై ఎవ్వరు పట్టించుకున్న పాపన పోలేదని, చూసి చూడనట్లుగా వ్యవహరించారని గుర్తు చేశారు. 17 వ వార్డులో కమిటీ హాల్ లేకపోవడంతో పాత గ్రామ పంచాయతీ ఆఫీసును కమిటీ హాల్ కట్టడానికి కౌన్సిల్ మీటింగ్‌లో తీర్మానం చేసినట్లు వివరించారు. కృష్ణమోహన్ రెడ్డి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాక కమిటీ హాల్ పనులు నిలిపివేశారని తెలిపారు. చాలా సార్లు కమిషనర్‌ను బిల్డింగ్ గురించి కలిసినా పట్టించుకోలేదన్నారు. పన్నులు మాత్రం ప్రజలు చెల్లించేలా తాను స్వయంగా కృషి చేశానన్నారు. 90 శాతం ఇంటి పన్నులు కట్టించినా స్పందించలేదని మండిపడ్డారు. రూ.285 కోట్లు వచ్చినా కమిటీ హాల్ విషయంలో కమిషనర్ వ్యవహార శైలీ అభ్యంతరకరమన్నారు. వట్టినాగులపల్లి మొదలు నార్సింగి మున్సిపాలిఆటీలో ఎన్నో ప్రైవేట్ బిల్డింగ్‌లు అక్రమంగా కడుతున్నారన్నారు. ప్రజలకు ఉపయోగపడే కమిటీ హాల్ పనులు ఆపడం ఎంత వరకు సరైందని ప్రశ్నించారు. ఎవరితో ఫోన్ చేయించినా లెక్క చేయకుండా వ్యవహరిస్తున్నారన్నారు. తనను ఎవరు ఏం చేయలేరని, మంత్రులు తనకు తెలిసిన వారు ఉన్నారని, ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. తాము అధికార పార్టీలో ఉండి కూడా అహర్నిశలు కష్టపడి ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ పథకాలన్ని ప్రజల్లో తీసుకెళ్తూ గత కొద్ది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్నట్లు తెలిపారు. అయినా ప్రజలకు ఉపయోగపడే బిల్డింగ్‌పై ఇంత పక్షపాత వైఖరి ఏంటని మండిపడ్డారు. ఈ విషయంపై కమిషనర్‌ను నిలదీస్తే మీ వాళ్లే వద్దంటున్నారని తప్పించుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే చెప్పినా బేఖాతరు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌కు, ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఐ డోంట్ కేర్ – కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి స్థానికంగా ఆయనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆయన స్పందన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

సూర్య



### బిఎన్ తిమ్మాపురం గ్రామంలో

## శ్రీ శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణం



భువనగిరి, మేజర్‌న్యూస్ : బిఎన్ తిమ్మాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహెూత్సవం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పోలేరమ్మ దేవాలయ కమిటి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిద్ధగురువు మహదేవ్ శక్తి సంస్థాను శ్రీ శివరాజయోగి కృష్ణ స్వామీజీ హజరయ్యారు. అనంతరం గురుప్రాణ లింగ దీక్ష, గురుపదేశం చేశారు. మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి సనాతన ధర్మం ప్రతి ఒక్క హిందువుకు అర్థమయ్యేలా ప్రచారం చేస్తూ బిఎన్ తిమ్మాపురం గ్రామంలో శ్రీ వీరబ్రహ్మం ఆలయంలో జగద్గురు మహాయోగి సిద్ధపురుషులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గోవిందమాంబల కళ్యాణంకు నన్ను పిలిచినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు మన తెలుగువారు కావడం మనకు ఎంతో అదృష్టం వారు ఎన్నో సంవత్సరాలు సాధించిన దీక్ష శక్తిని వారి యొక్క సిద్ధిని మనకు అందించారు. ఈనాడు జరిగే ఎన్నో విపత్తులు ఆనాడే మనకు తెలియజేసిన సిద్ధగురు బ్రహ్మంగారు అని కొనియాడారు. వారి యొక్క యోగ విద్యలను ఈనాడు ఇక్కడ తిమ్మాపురం గ్రామంలో బ్రహ్మంగారి ఆలయంలో అందరికీ మన సనాత ధర్మం గురించి వివరించి గడపగడపకు మహాదేవుడు శివలింగాన్ని ఇవ్వడం జరిగింది. పూజ ఎలా చేయాలో అనే విధానాన్ని సామాన్య మానవులు కూడా ఎలా చేయాలో కూడా ఇక్కడ చెప్పడం జరిగింది అని అన్నారు. అలాగే గత నాలుగు సంవత్సరాలుగా మేము చేస్తున్న ఈ యొక్క కోటిలింగాలను కోటి మందికి ఇచ్చి ఈ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరికి వివరించి లింగాలను వితరణ చేసినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఆలయ ట్రస్టు మాట్లాడుతూ మేము పిలిచిన వెంటనే శివరాజయోగి కృష్ణ స్వామీజీ వారు ఇక్కడికి వచ్చి అందరికీ సనాత ధర్మం గురించి మరియు లింగాలను గురుపదేశం చేసినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వలబోజు చంద్రమౌళి చారి, ఉపాధ్యక్షులు వలబోజు నరేందర్ చారి, కార్యదర్శి వలబోజు నరసింహాచారి, పూజారులు వలబోజు హరికృష్ణ చారి, నాగవల్లి సాయి తరుణ్ చారి, పర్వతం సూర్య చారి కుల బాంధవులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ అధికారులతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమీక్ష సమావేశం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయ అధికారులతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమీక్ష సమావేశం. ఈ నెల 15వ తేదీన యాదగిరిగుట్ట ఆలయానికి మిస్ వరల్డ్ కాంటెస్టెంట్స్ రానున్న నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్ల పై ఆర్డీవో కృష్ణారెడ్డి, తహశీల్దార్ దేశ్యా నాయక్‌తో కలసి ఆలయ అధికారులతో చర్చించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఆలయానికి వచ్చే మిస్ వరల్డ్ కాంటెస్టెంట్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచన. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ హనుమంతరావు ఆదేశం.

## లింగాదారిత సమస్యల పై సమన్వయ సమావేశం

### - డాక్టర్ ప్రమీల




భువనగిరి, మేజర్‌న్యూస్ : షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో లింగాదారిత సమస్యలపై సమన్వయ సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నుండి ఆధారిత సమస్యలపై పనిచేసే కమిటీ మెంబర్లు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి సార్ప్ సంస్థ అధ్యక్షురాలు నటువంటి డాక్టర్ డాక్టర్ బి.ప్రమీల సమన్వయ సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా అతిథులుగా బోనగిరి రూలర్ టౌన్ ఎస్సై లక్ష్మీ నారాయణ, బిఆర్‌బి కో-ఆర్డినేటర్ అనంతలక్ష్మి డిఆర్‌డిఏ నుండి జెండర్ వింగ్ పి.రమణ డిస్టిక్ లీగల్ అఫైర్స్ కమిటీ మెంబర్స్ అడ్వకేట్ ప్రకాష్ రెడ్డి, నాగరాజు, జిల్లా వైద్యశాక ద్వారా డాక్టర్ టి.సాయి, శోభా, మహిళ శిశు సంక్షేమ శాఖ నుండి భార్గవి, హర్ష, నిఖిత, సిడిఇడబ్ల్యు కౌన్సిలర్ స్వర్ణలత, సరిత కౌన్సిలర్ పాల్గొన్నారు. ఈ సమన్వయ సమావేశం ద్వారా మహిళలు అధికారుల ద్వారా మహిళలకు, పిల్లలకు ఏ రకమైనటువంటి వసతులు సలహాలు చట్టాలు ఉన్నాయని విషయాన్ని తెలుసుకోవడం జరిగింది. గ్రామీణ మహిళలు వారికి ఉన్నటువంటి సమస్యలను అడిగి జిల్లా అధికారుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో షార్ప్ సిబ్బంది పి.సరిత, ఎం.కవిత, టి.కృష్ణవేణి, జి.శోభ, సఖి ద్వారా రమాదేవి పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రంలో టిడిపికి పూర్వ వైభవం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల తెలుగుదేశం పార్టీ కమిటీఎన్నిక సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోదాడ నియోజకవర్గ ఎన్నికల కమిటీ పరిశీలకులు గా నా తాళ్ల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో లో జరిగింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, రానున్నది కూటమి ప్రభుత్వమేనని, ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అందరూ కలిసికట్టుగా పనిచేసే కోదాడ నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడించాలని రామిరెడ్డి అన్నారు. అనంతరం మండల అధ్యక్షులుగా పిట్టల శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి గా వేమూరి యోగేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజే మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు,నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్, రాష్ట్ర మాజీ కార్యదర్శి సూర్యాపేట ఎన్నికల కన్వీనర్ బయ్యా నారాయణ,జిల్లా కార్యదర్శి కొల్లు నరసయ్య,గుండు నాగేశ్వరావు, సాతులూరు గురవయ్య,చేపల శ్రీను,పల్లపు నాగేశ్వరరావు, జనపనేని కృష్ణారావు, మాజీ పట్టణ అధ్యక్షులు ఉపగండ్ల శ్రీనివాసరావు, బూరుగడ థామస్. కొలు సత్యనారాయణ,ఏటుకూరు సురేష్, కొత్త నరేష్ రెడ్డి, రేవంత్ రెడ్డి,ముంద్రా నరేష్ కొల్లు వెంకటేశ్వరావు.షేక్ బాబా షర్ఫుద్దీన్. సోమపొంగ సహదేవ్.ప్రసాద్. వేమూరి సురేష్, షేక్ హబీబ్, గుంటుపల్లి శ్రీనివాసరావు, వేమూరు నరసింహారావు, ఏముురు రమేష్, జవ్వాజి ప్రవీణ్, భూక్య రంగ,ముంద్రా నాని తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో స్వామివారికి సుప్రభాత సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.

## పాల్వాయి చెన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మంగళవారం మునుగోడు పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పాల్వాయి చెన్నారెడ్డిని పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకన్నారు. వారితో పాటు చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, కాంగ్రెస్ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, జంగిలి నాగరాజులు ఉన్నారు.

### రామలింగేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభ నిర్మాణానికి

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ విరాళం



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో ఈ నెల 21, 22, 23 తేదిలలో శ్రీ పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా.గాదరి కిషోర్‌కుమార్‌ను గుండెపురి గ్రామ నాయకులు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన నిర్మాణ మహోత్సవానికి తన వంతుగా 25000 రూపాయలను గుడి పెద్దలకు అందజేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే డా.గాదరి కిషోర్‌కుమార్ ఎండోమెంట్ నుండి ఆలయ అభివృద్ధికి 50 లక్షల రూపాయలు మంజూరు చేశారని గుర్తు చేశారు. స్వామి వారి ధ్వజస్తంభ నిర్మాణానికి అడిగిన వెంటనే విరాళం అందజేసిన మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిషోర్‌కుమార్‌కు గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామరాజు శరత్‌బాబు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్, పానుగంటి నరసింహారెడ్డి, మేడిద శ్రీను, కొమ్ము భిక్షం, పాలకుర్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులకు అందేలా చూడాలి

## - కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ నాసిర్ అహ్మద్

## - పార్టీ ఆదేశాల మేరకు త్వరలో నూతన కమిటీలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులకు అందేలా చూడాలనీ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ నాసిర్ అహ్మద్ కాంగ్రెస్ నాయకులను కోరారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడ, ఘట్టుప్పల్ మండలాల ముఖ్య కార్యకర్తలకు నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి హాజరైనారు. అనంతరం జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలనీ కోరారు. ఇందిరమ్మ ఇళ్లు అసలైన నిరుపేదలకు అందేలా చూడాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలనీ తెలిపారు.పార్టీ ఆదేశాల మేరకు త్వరలో నియోజక వర్గ వ్యాప్తంగా గ్రామశాఖ కమిటీ, మండల కాంగ్రెస్ కమిటీ, యువజన కాంగ్రెస్, అనుబంధ సంఘాల నూతన కమిటీలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుంభం చేన్నారెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి బూడిద లింగ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మాజీ సర్పంచ్లు జాల వెంకటేశ్వర్లు, పాలకూరి యాదయ్య, నకిరికంటి యాదయ్య, పాలకూరి యాదయ్య, బీసం గంగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పలువురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



## ఘట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్

మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుపేదల ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ఘట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ అన్నారు. మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన కుండే సుజాత భర్త కుమార్‌కి ఇటీవల అనారోగ్యానికి గురైందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళమన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్య కోసం రూ. 1,80,000 ఎల్వోసి మంజూరు చేయించారన్నారు. అట్టి ఎల్వోసినీ మంగళవారం లబ్ధిదారుడినికి అందజేశామని తెలిపారు. వారి వెంట దండు యాదగిరి రెడ్డి లు ఉన్నారు. ఈ సందర్భంగా అనారోగ్య కారణంగా అత్యవసర చికిత్స నిమిత్తం కోసం వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయం కింద ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న మోడీ సర్కార్

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ. పిలుపునిచ్చారు మంగళవారం మండల కేంద్రంలో హమాలి కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొ ని మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులు కొమ్ముకాస్తూ ప్రభుత్వ సంస్థలన్నీటిని కార్పొరేషన్ పెట్టి దేశాన్ని దివాలా తీపిస్తున్నారు ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాల రాస్తున్నారని ఆయన అన్నారు మోడీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాల విధానాలపై ఈనెల 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను కర్షకులు కార్మిక లోకం పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు రెక్కాడితేనే డొక్కాడని హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ఆరోగ్య భీమా సౌకర్యం వర్తింప చేయాలని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హామాలి సంఘం ముఠామేస్త్రి భూక్య జగపతి, కార్మికులు నునావత్ పాండు, ధారావత్ మంగ్య, కిషన్, కీమా రమేష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

# సీఐలకు శుభాకాంక్షలు తెలిపిన కర్రె వీరయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ, రూరల్ సీఐలని మంగళవారం యాదగిరిగుట్ట టౌన్ సిఐ భాస్కర్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ గౌడ్‌ను మల్లాపురం కాంగ్రెస్ నాయకుడు కర్రె వీరయ్య పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదగిరిగుట్ట పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ విస్తృతంగా సేవలు అందించాలని వీరిని కోరారు.



# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరడమే ప్రభుత్వ లక్ష్యం



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చేయడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన నల్లబెల్లి నరసింహ ఇరవై ఎనిమిది వేలు, బర్రె చంద్రకళ ఇరవై ఐదు వేలు, ఆనగంటి సాయిలు పదిహేనువ్బేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, దేవస్థానం డైరెక్టర్లు ఏర్పుల నరసింహ, తెలుపనూరు సైదులు, ఏర్పుల వెంకన్న, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో 7.750కేజీల గంజాయి పట్టివేత

## ఆరుగురి అరెస్టు





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎస్టిఎఫ్, డిటిఎఫ్ టీమ్లు ఐదు కేసుల్లో 7.750 కేజీల గంజాయిని పట్టుకొని పలువురిపై కేసు నమోదు చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. నగర చివర ప్రాంతంలోని, శేర్లింగంపల్లి, గోపనపల్లిలో 3కేజీల గంజాయిని డిటిఎఫ్ సీఐ ప్రవీణ్కుమార్ సిబ్బంది పట్టుకున్నట్టు వెల్లడించారు . ఈ కేసులో ఒరిస్సా మల్కాన్గిరి జిల్లాకు చెందిన బెలాల్ బేపారీ, రాహుల్ హక్ అలియాస్ రుహుల్లను అరెస్టు చేసి శేర్లింగంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. ఈ దాడిలో సీఐతో పాటు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,ఫకద్దీన్, గణేష్,నెహ్రూ, శేఖర్ లు పాల్గోన్నారు. ఎస్టిఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డి అధ్వర్యంలో రెండు కేసుల్లో గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. జాన్సీ చౌరాయి ప్రాంతం లో 14-10-102 నివాస గృహంలో గంజాయి అమ్మకాలు జరువుతుండగా 1.230 కేజీల గంజాయిని ఎస్టీఎఫ్ టీమ్ పట్టుకుని ఈ కేసులో శివసింగ్ అరెస్టు చేశారు. లఖాన్సింగ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇదే ఎస్టిఎఫ్ ఏ టీమ్ నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో 1.2 కేజీల గంజాయిని పట్టుకున్నారు. కాంబ్లే సునీల్, యు. గణేష్లను అరెస్టు చేశారు. హటగడే అమన్, గౌష్లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్ టి ఎఫ్ సీ టీమ్ సీఐ వెంకటేశ్వర్ల టీమ్ ఒరిస్సా మల్కాన్గిరి ప్రాంతానికి చెందిన నిత్యానందా బిశ్వాస్ వద్ద 1.2 కేజీల గంజాయిని ధూల్పేట్ ప్రాంతంలో పట్టుకుని నిందితుడిని ధూల్పేట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. లంగర్ హౌస్ ఫ్లైఓవర్, గోల్కొండ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరువుతున్న సమాచారం మేరకు ఎస్టిఎఫ్ డి టీం దాడులు నిర్వహించి 1.12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని సీఐ నాగరాజు తెలిపారు. ఈ కేసులో షేక్ మహమ్మద్ ఖలీల్ ను గోల్కొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్స్టేషన్లో అప్పగించారు.

# చందానగర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించిన శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ శ్రేణులు





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పరిసర ప్రాంతాలలో ఉంటున్న సీనియర్ సిటిజన్స్ ,మహిళల అభ్యర్థన మేరకు మంగళవారం పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తీర్చాలని ఉన్నతాధికారులను కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చందానగర్ లో ఉన్న పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎన్నో సంవత్సరాలుగా సరైన వసతులు లేక స్థానిక ప్రజలు ,సీనియర్ సిటిజన్స్ అనేక విధాలుగా ఇబ్బందులు పడడమే కాకుండా పార్కింగ్ సమస్య అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని రవి కుమార్ యాదవ్ తెలిపారు . ఈ విషయంపై స్థానిక పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి దృాష్టికి తీసుకువెళ్లి ఆయన ద్వారా సంబంధిత అధికారులకు కార్యాలయ మార్పుకు సంబంధించిన విషయంపై చర్చించి పై అధికారులకు లేఖ ద్వారా ఆదేశాలు జారీ చేపించామని తెలువుతూ ఈ కార్యాలన్నీ వెంటనే ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాంతానికి లేదా ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ పై అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరారు. అవసరమైతే ఎంపీ తో ఉన్నతాధికారులతో మాట్లాడి తమ పూర్తి సహాయ సహకారాలు అందించి స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఉండాలని పోస్ట్ మాస్టర్ వెంకటేష్ గౌడ్ ని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ ,వెంకటేష్,కృాష్ణమూర్తి, శేఖర్ ముదిరాజ్ ,శంకర్ రెడ్డి, పృాద్వి గౌడ్, కృాష్ణ కాంత్, మూర్తి ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పనుల్లో నెంబర్ 1గా నిలుస్తున్న హిమాయత్ నగర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రూ .36 లక్షల నూతన బి టీ రోడ్ పనులకు ఖైరతబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ , హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ లు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్ట్రీట్ నెంబర్ 1 లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిమాయత్ నగర్ డివిజన్ అభివృా ఎద్ధి పనుల్లో నెంబర్ 1 గా నిలుస్తుందని కొనియాడారు. డివిజన్ లోని అన్ని వీధులను బీటీ రోడ్లుగా మార్చి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్పొరేటర్ డివిజన్ అభివృాఎద్ధిపై ప్రత్యేక దృాష్టి సారించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. రామన్ గౌడ్ సీనియర్ నాయకులుగా డివిజన్ అభివృా ఎద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నందుకు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు ఎమ్మెల్యేకు కృా ఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ పవన్, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్,బాబు, యతిరాజ్, అశోక్, ప్రభాకర్, రాజేందర్, గ్యని, శ్రీనాథ్,జాకి, ప్రియ రాజ్ సంజీవరెడ్డి రమేష్ జస్వాల్, అనీష్, జ్యోతి రెడ్డి, బిండియా, కళ, హితేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ జిల్లా పరిధిలో మండలాల బిజెపి అధ్యక్షుల నియమాకం

### నియామక పత్రం జారీ చేసిన జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్

చార్మినార్, మేజర్ న్యూస్; గోల్కొండ జిల్లా పరిధిలో పలు మండలాల బిజెపి అధ్యక్షులను గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు ఉమా మహేందర్ ఎంపిక చేశారు. ఈ మేరకు మంగళవారంనాడు నియామక పత్రాన్ని ఉమా మహేందర్ జారీ చేశారు. నాల్నల్ నగర్ మండల అధ్యక్షుడిగా జి.బాలాజీ, టోలిచౌకి మండల అధ్యక్షుడిగా బొమ్మల శ్రీకాంత్, ఝాన్సీ బజార్ మండల అధ్యక్షుడిగా నితేష్ అగర్వాల్, పురానాపూల్ మండల అధ్యక్షుడిగా కే.ప్రకాష్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాలను గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్ అధికారికంగా జారీ చేశారు.

## కాప్రా డివిజన్లోని అన్ని కాలనీల అభివృద్ధికి కృషి

### కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా డివిజన్ లోని అన్ని కాలనీలు, బస్తీల అభివృాఎద్ధికి కృాషి చేస్తున్నానని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు. మంగళవారం కాప్రా డివిజన్ లోని క్లాసిక్ ఎన్ క్లైవ్ కాలనీ లో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ..దాదావు 25సంవత్సరాల క్రితం ఏర్పడిన క్లాసిక్ ఎన్ క్లైవ్ కాలనీ వాసులు ఇళ్లముందు మురుగు నీరు, వర్షవు నీటితో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, సమస్యను వారుతన దృాష్టికి తీసుకు రావడంతో రూ 46లక్షల వ్యయంతో నూతనంగా స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ ఏర్పాటు పనులు ప్రారంభిం చామని తెలిపారు. ఈ సందర్భంగా క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిని సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ డిఈ బాలకృాష్ణ, ఏ ఈ సూరజ్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, బాబురావు, సంతోష్ చారి, ఆకుల సంతోష్, శ్రీకాంత్ గౌడ్, మనోజ్ కుమార్, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.అరుణ్ కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అభిరామ్, విజయ్, కాలనీల ప్రతినిధులు పంకజ్ శర్మ, రామ్మోహన్, నరేందర్, కృాష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీఓస్ కాలనీ సగర సంఘం నూతన కమిటీ








కొండాపూర్,మేజర్ న్యూస్ : టీఎన్జీఓస్ కాలనీ సగర సంఘము నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా ఆవుల బాలరాజు సగర, ప్రధాన కార్యదర్శి గౌని చంద్రమౌళి సగర కోశాధికారి సశాని చంద్ర శేఖర్ సగరలను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు రాష్ట్ర యువజన సంఘం నాయకులు అస్కాని రవీంద్ర సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం యువజన ప్రధాన కార్యదర్శి గౌని సాయికుమార్ సగర, సంఘం నాయకులు ఆవుల రాజన్న సగర, గుంటి శ్రీనివాస సగర, గుంటి చంద్రశేఖర్ సగర, ఆవుల గట్టయ్య సగర, ఆవుల బాలస్వామి సగర, కె సత్యనారాయణ సగర ,వేముల నాగేష్ సగర, గుంటి విజయ భాస్కర్ సగర, బండారి బాలరాజు సగర, ఎర్రం శెట్టి కురుమయ్య సగర, ఆవుల అంజన్ కుమార్ సగర, పట్నం మహేష్ సగర, కొమ్ముల మహేష్ సగర వెంకటేష్ సగర శ్రీకాంత్ సాగర తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ పరిశ్రమ కోసం రెండు రోజుల సదస్సు, ఎక్స్‌పోను నిర్వహించనున్న సిఐఐ




హైదరాబాద్,మేజర్ న్యూస్ : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ)–గ్రీన్ బిజినెస్ సెంటర్ మే 15,16 తేదీలలో హైదరాబాద్ హెచ్‌ఐసిసిలో 21వ ఎడిషన్ గ్రీన్ సిమెంటెక్ 2025 సదస్సు,ఎక్స్‌పోజిషన్‌ను నిర్వహించ నుంది. ఈ కార్యక్రమం సిమెంట్ తయారీదారుల సంఘం (సిఎంఎ) భాగస్వామ్యంతో నిర్వహించబడుతోంది."రోడ్ టువార్డ్స్ నెట్ జీరో కార్బన్" (జీరో కార్బన్ దిశగా ప్రయాణం) అనే నేపథ్యంతో, నిర్వహించబడనున్న గ్రీన్ సిమెంటెక్ 2025, సిమెంట్ పరిశ్రమ నాయకులు, పర్యావరణ పరిరక్షణ నిపుణులు నికర–సున్నా పరివర్తన దిశగా తాజా పురోగతులను పంచుకోవడానికి, ప్రదర్శించడానికి చర్చించడానికి ఒక శక్తివంతమైన వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో భారతీయ సిమెంట్ పరిశ్రమలో నికర–సున్నా పరివర్తనపై ప్రదర్శనలు , చర్చలు ఉంటాయి. పదికి పైగా సాంకేతిక సెషన్‌లు, 50 మంది జాతీయ,అంతర్జాతీయ స్పీకర్లు, 500 పైగా పాల్గొనే అభ్యర్థులతో పాటుగా తాజా సాంకేతికతలు, సేవలను ప్రదర్శించే 70కు పైగా స్టాళ్లతో, ఈ కార్యక్రమం సిమెంట్ నిపుణులకు ఈ రంగంలో పర్యావరణ అనుకూల ఎజెండాను నడిపించే సహచరులు, సాంకేతిక ప్రదాతలు, ఆలోచనా నాయకులతో నెట్‌వర్క్ చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. అదనంగా, ఈ కార్యక్రమంలో సిమెంట్ రంగానికి చెందిన విశిష్ట వ్యక్తిని సత్కరించడం, సిమెంట్ రంగానికి సంబంధించి వెబ్ టూల్ రెండు కీలక ప్రచురణల విడుదల చేస్తాయి.

సిమెంట్ పరిశ్రమ కోసం ఎనర్జీ బెంచ్‌మార్కింగ్: మే 2025, వెర్షన్ 7.0


భారతీయ సిమెంట్ పరిశ్రమ కోసం ప్రత్యామ్నాయ ఇంధనంగా గ్రీన్ హైడ్రోజన్ రిజిస్ట్రేషన్ కోసం %https://shorturl.at/FBL5W% వద్ద క్లిక్ చేయండి లేదా దివేష్ మీనన్‌ను మొబైల్ నెంబర్ 80089–22217 లో సంప్రదించండి వెబ్‌సైట్: %https://shorturl.at/15my

## ఈ నెల 20న సమ్మె ను జయప్రదం చేయండి : వీఎస్ బోస్



కాప్రా, మేజర్ న్యూస్:కార్మిక చట్టాల పరిరక్షణ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 20 న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయ వంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ ఎస్ బోస్ పిలుపునిచ్చారు. మంగళ వారం కాప్రాలో మున్సిపల్ కార్మికుల తో కలిసి సమ్మెకు సంబంధించిన గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.మోదీ ప్రభుత్వం చేసిన 4 కోడ్స్ వల్ల శ్రమ దోపిడీ పెరిగిందని గతంలో రద్దు చేసిన 44 చట్టాలను పునరుద్దరించాలని డిమాండ్ చేసారు. మూత పడ్డ ప్రభుత్వ రంగ సంస్థలను తెరిపించడం తో పాటు కాంట్రాక్టు.ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయడం పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలను పెంచడం..తదితర డిమాండ్ల తో ఏఐటీయూసీతో పాటు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె లో పెద్దఎత్తున పాల్గొంటున్నారని దీనిని జయప్రదం చేయాలని బోస్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి,మహేష్,జయమ్మ,లక్ష్మి,యాదమ్మ, జనార్దన్, హేమలత, బాలమణి, మిరియాల సాయిలు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే వివేక్‌కు వినతి



కొంపల్లి, మేజర్ న్యూస్ః 130 –సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలో మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయన నివాసం వద్ద కలిసి ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుభాష్ నగర్ డివిజన్ లోని అన్నీ కాలనీలలో అభివృద్ధి పనులను దాదాపు పూర్తిచేశామని, ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే ప్రణాళికలు రూపొందింపచేసి త్వరలోనే చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుమ్మరి చందు, భీమ్ రాజ్, మస్తాన్, గిరి, మున్నా, మహేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'తెలుగు యూనివర్సిటీ జర్నలిజంలో పీహెచ్‌డీ చేసేందుకు అవకాశం కల్పించండి': దివ్యాంగుడు ఎం.బాలస్వామి వేడుకోలు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ ఎం.బాలస్వామి కి పీహెచ్‌డీ జర్నలిజం అడ్మిషన్ తెలుగు విశ్వవిద్యాలయంలో అర్హత ఉన్నారాలేదని ఓ పత్రికాప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసారు. 2023–24విద్యాసంవత్సరానికి నిర్వహించిన ప్రవేశపరీక్షలో 9వ ర్యాంకు 56 మార్కులు వచ్చాయనితెలిపారు. అడ్మిషన్ లిస్టులో తనకు చోటురాకపోవడం ,అడ్మిషన్ ప్రక్రియ పూర్తికూడా అయ్యిందని ,తనకు న్యాయం కోసం అధికారులను కోరినా ఎలాంటి న్యాయం జరగలేదని, ఆవేదన వ్యక్తం చేసారు.దివ్యాంగుల కోటాలో జర్నలిజం పరిశోధనకు తనకు అవకాశం కల్పించాలని బాలస్వామి ఓ పత్రికప్రకటనలో కోరారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో సత్తా చాటిన మెరిడియన్ విద్యార్థులు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: సీబీఎస్ఈ విడుదల చేసిన ఫలితాల్లో బంజారాహిల్స్ రోడ్ నెం.7లోని మెరిడియన్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో 10వ తరగతిలో 100 శాతం, 12వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ పూనమ్ జా తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. కామర్స్ విభాగంలో నియతీ వర్మ 500 మార్కులకు గాను 485 మార్కులు, సైన్స్‌లో మహ్మద్ అబ్రార్ మసూద్ 470 మార్కులు, హ్యూమానిటీస్ విభాగంలో జీతీషా టక్ 467 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. దాదాపు అన్ని సబ్జెక్టులలో కూడా విద్యార్థులు 95 శాతానికి పైగా మార్కులు సాధించినట్లు విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ బుట్టా రేణుక తెలిపారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రహత్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## సాహెబ్‌నగర్‌లో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ క్రాంతి యువజన సంఘం వద్ద 17.50 లక్షల రూపాయలతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులను బుధవారం ప్రారంభించనున్న సందర్భంగా మంగళవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సంబంధిత జలమండలి మేనేజర్ సిరివెన్నెల తో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కొంగర మహేష్, మహేష్‌గౌడ్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో అమారిస్ జ్యువెల్స్ లగ్జరీ బోటిక్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఫైన్ జ్యువెలరీ రంగంలో ప్రముఖమైన అమారిస్ జ్యువెల్స్ సంస్థ నగరంలోని బంజారాహిల్స్‌లో తన ప్రతిష్ఠాత్మక ఫ్లాగ్‌షిప్ బోటిక్‌ను ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలో సంస్థ విస్తరణలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. 2,750 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ బోటిక్ ఆధునిక హస్తకళా నైపుణ్యం, డిజిటల్ సాంకేతికత, విలాసవంతమైన స్టోర్ అనుభూతిని కలిగిస్తుంది. ఈ కార్యక్రమానికి సుధా రెడ్డి, బాబీ కందరి, ఆర్పీ పరంజీ, డాక్టర్ మంజుల అనగాని, డాక్టర్ కమల అనగాని, డాక్టర్ కవిత కోవి, సుమనా పరుచూరి తదితర ప్రముఖులు హాజరై సందడి చేశారు ఈ సందర్భంగా బ్రాండ్ వ్యవస్థాపకురాలు ప్రేరణ రాజ్‌పాల్ మాట్లాడుతూ, హైదరాబాద్‌కు ప్రత్యేకమైన సాంస్కృతిక వారసత్వం, వినూత్నతను అభినందిస్తూ, ఇక్కడ బోటిక్ ప్రారంభం వ్యూహాత్మకంగా ముఖ్యమైన నిర్ణయమని తెలిపారు. క్లయింట్లకు ఆభరణాలను అలంకరణగా కాకుండా, వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే కథనాలుగా అనుభవించే అవకాశాన్ని ఈ బోటిక్ అందిస్తుందని వివరించారు.నూతనంగా ప్రారంభించిన ఈ బోటిక్ మూడు ప్రధాన విభాగాలతో రూపొందించబడింది. 'ఆన్ ది గో' విభాగంలో నిత్య దుస్తులకు అనుకూలంగా స్టైలిష్ ఆభరణాలు, 'గ్లిట్టెరాటి' విభాగంలో ప్రత్యేక సందర్భాలకు ప్రత్యేకమైన కాక్‌టెయిల్ ఆభరణాలు, 'వారసత్వం' విభాగంలో వివాహ సమయాల్లో ధరించే సంప్రదాయ ఆభరణాలు అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా, విఐపి లాంజ్, పరిమిత సేకరణల ప్రదర్శన, ఇంటరాక్టివ్ టచ్‌స్క్రీన్‌లు, డిజిటల్ స్క్రీన్‌లు, ప్రత్యేకమైన అమారిస్ బ్లూ వాల్‌తో ఈ బోటిక్‌లో సాంకేతికత, డిజైన్ నైపుణ్యం కలబోతగా కనిపిస్తుంది.ప్రారంభాన్ని పురస్కరించుకొని, అమారిస్ సంస్థ 'హైఫన్' పేరుతో ప్రత్యేక క్యాప్సూల్ కలెక్షన్‌ను ఆవిష్కరించింది. ఇది ఉత్తర దక్షిణ భారతీయ శైలుల సమ్మేళనంగా రూపొందించబడింది. జాంబియన్ పచ్చలు, కుంజైట్‌లు, టూర్‌మలైన్‌లు, వజ్రాలతో రూపొందించిన ఈ కలెక్షన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపును కలిగించింది. ఇక్కడ ప్రదర్శించిన ఇతర ప్రముఖ కలెక్షన్లలో 'లవ్ డీకోడెడ్', 'ఎమరాల్డ్ వాటర్‌ఫాల్', 'కాలియోప్', 'నెఫెర్టిటి' ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ఆభరణం నాణ్యత, సృజనాత్మకత, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడినదని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌కు ఈ బోటిక్ ఆభరణాలలో ఆధునికత, సంప్రదాయం మేళవింపు సృష్టించే నూతన వేదికగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం

- ఘనంగా రాక్ ఎన్ రోల్ సిల్వర్ జూబ్లి వేడుకలు
- 25వ వార్సికోత్సవం సందర్భంగా కష్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు
- విశిష్ట అతిథిగా హాజరై కిరణ్‌గౌడ్‌ను అభినందించిన కొలిశెట్టి సంజయ్‌కుమార్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డబుల్ రోడ్డులో ఉన్న రాక్ ఎన్ రోల్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ షో రూమ్ సిల్వర్ జూబ్లి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యాజమాన్యం తమ కష్టమర్ల కోసం వివిధ రకాల దుస్తులపై ప్రత్యేక డిస్కౌంట్లు అందిస్తుంది. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వనస్థలిపురంలో తమ వ్యాపారాన్ని నిర్వహిస్తు కష్టమర్ల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను, సరసమైన ధరలకు అందిస్తు వారి మన్ననలు పొందడం హర్షణీయమన్నారు. సిల్వర్ జూబ్లి వేడుకలను తమ కష్టమర్లందరి సమక్షంలో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా రాక్ ఎన్ రోల్ ప్రొప్రైటర్ కొయిద కిరణ్‌గౌడ్ సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తు వారి మన్ననలు పొందామని, కష్టమర్ల దేవుళ్ల ఆశీస్సులతోనే నేడు తమ రాక్ ఎన్ రోల్ సిల్వర్ జూబ్లి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ వేడుకల కార్యక్రమంలో సంజయ్‌కుమార్‌తో పాటు గోల్డెన్ ఫీట్ డెవపలర్స్ సిఎండి లగ్గోని శ్రీధర్‌గౌడ్, వరుణ్ డెవలపర్స్ ఎం.డి రమేష్ నాయుడు, వేములయ్యగౌడ్, సంతోష్‌కురుమ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యల పరిష్కారానికి

# మునుగోడుకి 34 వేల కోట్ల రూ.ల నిధులను కేటాయించండి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- నాణ్యమైన భద్రతతో కూడిన కరెంటునీ ప్రజలకి అందేలా చూడాలి

- నిర్లక్ష్యంగా వ్యవహరించే విద్యుత్ అధికారుల పట్ల కఠినంగా చర్యలు తీసుకోండి

- నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి

టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్‌కి ఎమ్మెల్యే వినతి పత్రం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని ఉన్న కరెంటు సమస్యలు పరిష్కరించడానికి మునుగోడు నియోజకవర్గానికి 34 కోట్ల రూపాయల అవసరమవుతున్నాయని, ప్రత్యేక దృష్టితో 34 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలని మంగళవారం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్‌కి వినతి పత్రం అందజేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న కరెంటు సమస్యలు విద్యుత్ పనుల అభివృద్ధి పై మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి హైదరాబాదులోని టీజీ ఎస్పీడీసీఎల్ రాష్ట్ర కార్యాలయంలో సిఎండి ముషారఫ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కరెంటు సమస్యలపై క్యాంపు కార్యాలయంలో ఎన్నోసార్లు అధికారులతో సమీక్ష లు నిర్వహించామనీ గుర్తుకు చేశారు. అన్ని రకాలుగా వెనుకబడిన మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని విద్యుత్ సమస్యలను పరిష్కారించాలనీ కోరారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నలో వోల్టేజి సమస్య, అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ కేటాయింపు, అదనపు సబ్ స్టేషన్‌ల నిర్మాణం, లూజు లైన్ల సమస్యలు, గృహాలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న కరెంటు వైర్లు తొలగింపు సమస్యలతో పాటు మరికొన్ని సమస్యలను సీఎండి ముషారఫ్, యాదాద్రి నల్గొండ జిల్లాలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్య నాయకులు చెప్పిన సమస్యలను సావధానంగా విన్న సిఎండి ముషారఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న యాదాద్రి, నల్గొండ జిల్లాల విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖలో పనిచేసే అధికారులు విధుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వేధించి ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న విషయాలు నా దృష్టికి వచ్చాయని దీనివల్ల ప్రజాప్రతినిధులుగా మాకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. దయచేసి ఎవరైతే అవినీతి పాల్పడుతున్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకోని స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎండి ముషారఫ్‌ని ఎమ్మెల్యే కోరారు. మునుగోడు పైన ప్రత్యేక దృష్టి ఉంటుందని, వ్యవసాయ పొలాల మధ్యన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్స్ వెంటనే మార్పిస్తామని, ట్రాన్స్ఫార్మర్ల ఎత్తు పెంచాల్సిన అవసరం ఉందన్నారు సిఎండి ముషారఫ్. అగ్రికల్చర్ డిపిఆర్లకు ఏబి స్విచ్లు మొత్తం పెంచుతామని, మే నుండి జూన్ మధ్యలో ఏబీ స్విచ్లు మొత్తం రిపేర్ చేయాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. మునుగోడుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పిన సిఎండి ముషారఫ్‌కి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, యాదాద్రి జిల్లాల విద్యుత్ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు కంచుకట్ల సంపత్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, జక్కలి ఐలయ్య యాదవ్, ఉప్పల లింగస్వామి, పాశం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం

### గరిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు గరిక సత్యనారాయణ



నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిక సత్యనారాయణ అన్నారు. మంగళవారం గరిక పౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని లోతుకుంట సమీపంలో గల క్రికెట్ మైదానంలో గరిక లక్ష్మమ్మ బచ్చయ్య, వారి కుమారుడు గరిక యాదగిరి ల స్మారకార్థం గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల శారీరక, మానసిక ధృడత్వం కలుగుతుందన్నారు. అలాగే ఈ క్రీడలు ఆడటం వల్ల శారీరక ధృడత్వం పెరిగి క్రీడా నైపుణ్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరు గవుతాయని సూచించారు. ఆటల పోటీలు అంటేనే ఒకరు గెలుపు, ఒకరు ఓటమి అని, ఎవరూ కూడా వ్యక్తిగతంగా తీసుకొని గొడవలు పడకుండా ఫ్రెండ్లీగా మంచి వాతావరణం కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నాజర్,బొడ్డు సురేందర్ రావు, ఎండి జమీరుద్దీన్, కోట సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు పెద్ద బోయిన మణి,వనం చంద్రశేఖర్, కొమ్ము రామస్వామి, గోదాసు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బుర్రి రవీందర్, గొలుసుల ప్రసాద్, రవి, శివరంజన్, సాయి, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మీర్జా మజీద్ బేగ్ జింకల ప్రసాద్ ప్రవీణ్ ప్రకాష్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# గాయపడిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తరుణ్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని అన్నంపట్ల గ్రామంలో ఇటీవల భారీగా కురిసిన వర్షానికి పర్రె నర్సింహా ఇళ్లు పైకప్పు పెచ్చులు కూలి కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు విషయం తెలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి మంగళవారం స్థానిక బీజేవైఎం నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఇళ్లలో నివసిస్తున్న గిరిజన,నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కసగోని కొండేష్ గౌడ్,బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్‌కుమార్,దేవరుప్పల శ్రీధర్,మండల బీజేవైఎం మండల అధ్యక్షుడు కసగోని వంశీ గౌడ్,ఉపాధ్యక్షులు ప్రదీప్,గ్రామ అధ్యక్షులు రావుల వెంకటేష్,బూత్ అధ్యక్షులు మర్రి మహేష్,కసగోని శంకర్,నరేష్,సురేష్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజెయూ) మండల అధ్యక్షులుగా మెండే వెంకన్న



చిట్యాల, మేజర్‌న్యూస్ : టియుడబ్ల్యూజె (ఐజెయు) చిట్యాల మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదరి యాదగిరి, సీనియర్ నాయ కులు దోసపాటి సత్యనారాయణ, దొటి శ్రీనివాస్, ఏళ్ల బయన్నల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పోకల కరుణాకర్, కోశాధికారిగా చెరుపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఏళ్ల వెంకన్న, జక్కలి మహేష్, సహాయ కార్యదర్శిగా కూనూరు మధు, సూరపల్లి సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా అమరోజు వెంకన్న, జిట్ట మల్లేష్, మెహర్ బాబా, గౌరవ అధ్యక్షులుగా పెద్ది నరేందర్, సలహాదారులుగా మిరియాల ప్రకాష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి జిల్లా నాయకులు అభినందనలు తెలియజేశారు.

# వృద్ధులకు దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః నియోజకవర్గ కేంద్రంతో పాటు నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు, మఠంపల్లి, చింతలపాలెం,మేళ్లచెర్వు మండలాలకు చెందిన వృద్ధులు,వికలాంగులకు బుధవారం పట్టణంలోని టౌన్‌హాల్ నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉపకరణాలు అందించనున్నామని స్థానిక ఎంపిడివో పి.లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధులు, వికలాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఆమె కోరారు.